www.aksharamtelugudaily.com

సుఫల

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

అనుబంధ సంచిక

మంగళవారం 17, సెప్టెంబర్ 2024 పేజీలు : 4

## జవహర్ నవోదయ ప్రవేశ పరీక్ష తేదీ గడువు పొడగింపు

### ఆఖరు తేదీ సెప్టెంబర్ 23కి పొడగింపు




చొప్పదండి /కరీంనగర్ (అక్షరం న్యూస్ ): జవహర్ నవోదయ విద్యాలయ ప్రవేశ ఎంపిక పరీక్ష 2025 కు ఆన్లైన్ లో అప్లై చేసుకోవడానికి చివరి తేదీ పొడిగించడం అయినది. ఈనెల 16వ తేదీ చివరి తేదీ కాగా 16 వ తేదీ నుండి ఈ నెల 23వ తేదీ సోమవారం కు గడువు పొడిగించడం అయినదని,ఈ విషయాన్ని మీరు గమనించ గలరని, మీ మీ ప్రాంతాల్లో ప్రస్తుత విద్యా సంవత్సరం2024-25లో మిగతా2 లో..



- నవరాత్రులు ముగించుకొని భద్రాచలం తరలివస్తున్న గణనాథులు
- నిమజ్జన ఘాటు వద్ద కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు

4లో..

# గంగమ్మ ఒడికి గణనాథులు

నవరాత్రులు ముగించుకొని శోభాయాత్రగా బయలుదేరి దివ్య క్షేత్రమైన సీతారాముల సన్నిధిలో ప్రవహించే జీవనది గోదావరిలో నిమజ్జనం కోసం రాష్ట్రవ్యాప్తంగా సుమారు నాలుగువేల గణనాధుల ప్రతిమలు భద్రాచలానికి తరలి రానున్నాయి. గత నాలుగు రోజుల నుండి గోదారమ్మ శాంతించి క్రమక్రమంగా తగ్గి 28 అడుగుల మేర చేరుకోగా నిమజ్జనానికి ఆటంకులు తొలగిపోయినాయని అధికారులు ఊపిరి పీల్చుకొని నిమజ్జనానికి కావలసిన సకల ఏర్పాట్లను శరవేగంగా చేపట్టారు. వినాయక ర్యాంప్ నిమజ్జన ఘాటు వద్ద ఐటీసీ తోపాటు ఇతర స్వచ్ఛంద సంస్థల సహాయ సహకారాలతో ఏర్పాటు చేయగా 300 మంది పోలీస్ పహారా తో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేపట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు నాలుగువేల విగ్రహాల వరకు రావచ్చన్న అధికారుల అంచనాలతో ఎనిమిది బోట్లు మూడు లాంచీలు నాలుగు కేల సహాయంతో నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించేందుకు మూడు షిఫ్టులు గా షిఫ్ట్ కి 8 మంది చొప్పున మూడు షిఫ్ట గాను 24 మంది గజత ఈతగాళ్లు నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.

● భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ అక్షరం న్యూస్

2035 నాటికి 40 వేల మెగావాట్ల

## గ్రీన్ పవర్ ఉత్పత్తే లక్ష్యం..

- గ్రీన్ పవర్ ప్రాజెక్టులను ప్రోత్సహించేందుకు సమగ్ర ఇంధన విధానాన్ని అభివృద్ధి చేస్తున్నాం..
- తెలంగాణ సోలార్ రంగంలో పెట్టుబడులు పెట్టడానికి వివిధ రంగాల్లోని పెట్టుబడిదారులు, ఆవిష్కర్తలను హైదరాబాద్‌కు ఆహ్వానిస్తున్నాం..
- ప్రపంచ 4వ పునరుత్పాదక విద్యుత్తు పెట్టుబడిదారుల సమ్మేళనంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు




ఖమ్మం/తల్లాడ (అక్షరం న్యూస్): 2035 నాటికి తెలంగాణ రాష్ట్రం 40,000 మెగావాట్ల గ్రీన్ పవర్ ను ఉత్పత్తి చేయాలని లక్ష్యంతో ముందుకు వెళుతుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. గుజరాత్ రాష్ట్రం గాంధీ నగర్ లోని మహాత్మా మందిర్ కన్వెన్షన్ అండ్ ఎగ్జిబిషన్ సెంటర్లో సోమవారం ప్రధానమంత్రి మిగతా2 లో..




అగ్రికల్చర్ ఎగ్జిబిషన్‌తో

## రైతులకు ఎంతో ప్రయోజనం...

### జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్



ఖమ్మం/ తల్లాడ (అక్షరం న్యూస్): కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా రెండు రోజుల పాటు రైతుల కోసం ఏర్పాటు చేసిన అగ్రికల్చర్ ఎగ్జిబిషన్ ద్వారా రైతులకు ఎంతో మేలు జరుగుతుందని మిగతా2 లో..

# వైభవోపేతంగా గణేష్ శోభాయాత్ర..

- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- గణేశుని దయతో వరదల నుంచి బయటపడ్డాం..
- వినాయక నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు పూర్తి..
- సజావుగా వినాయక నిమజ్జనం జరిగేలా నిర్వాహకులు సహకరించాలి..
- గణేష్ శోభాయాత్రను ప్రారంభించిన రాష్ట్ర మంత్రి..

2లో..

ఖమ్మం/ తల్లాడ (అక్షరంన్యూస్): ఖమ్మం నగరంలో వినాయక నిమజ్జనం సందర్భంగా గణేష్ శోభాయాత్ర వైభవోపేతంగా నిర్వహించాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. సోమవారం ఖమ్మం నగరంలో వినాయక నిమజ్జనం సందర్భంగా గాంధీ చౌక్ వద్ద నుండి నిర్వహించే గణేష్ శోభా యాత్రను రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ లతో కలిసి ప్రారంభించారు.

# గంగమ్మ ఒడికి గణనాథులు

(మొదటి పేజీ తరువాయి)

ఇప్పటికే పంచాయతీ కార్మికులు పూర్తిస్థాయిలో నదీ పరివాహక ప్రాంతాన్ని శుభ్రం చేయగా ఆరోగ్య శాఖ వారు 50 మంది సిబ్బందితో వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నారు.

**పట్టణంలో పోలీస్ ట్రాఫిక్ ఆంక్షలు..**

రాష్ట్ర నలుమూలల నుండి గణనాథులు తరలివస్తున్న నేపథ్యంలో పట్టణ వ్యాప్తంగా ట్రాఫిక్ కాంక్షలను విధించారు. సారపాక బ్రిడ్జి మార్గం నుండి వచ్చే గణనాథులను అంబేద్కర్ సెంటర్ కూనవరం రోడ్డు మీదుగా ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ పక్కన నోటి కరకట్ట మీదుగా నిమజ్జనం ఘాటుకి వెళ్లే విధంగా సింగిల్ వే ని ఏర్పాటు చేశారు. నిమజ్జనం అనంతరం రామాలయం కరకట్ట పక్క నుండి నేరుగా ఆంజనేయ పార్కు వద్దకు చేరుకునే విధంగా ఏర్పాటు చేసిన పోలీస్ శాఖ వారు పట్టణంలో శోభాయాత్ర సందర్భంగా ఎటువంటి డీజేలు కి అనుమతి లేదని స్పష్టం చేశారు. వినాయక నిమజ్జనానికి వచ్చే కమిటీ సభ్యులు యాత్రికులు అనుమతి లేకుండా నదిలో దిగవద్దని నీటి ప్రవాహం అధికంగా ఉన్నందున పోలీస్ సూచనలు పాటించాలని హెచ్చరిక బోర్డులను సైతం ఏర్పాటు చేశారు.

**అధికారుల నిరంతర పర్యవేక్షణ...**

వినాయక నిమజ్జనానికి రాష్ట్రంలోనే ప్రత్యేక స్థానం కలిగిన భద్రాచల నిమజ్జన ఘాటు వద్ద ఎటువంటి అపశృతులు అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా జిల్లా స్థాయి ఉన్నతాధికారులు నిరంతర పర్యవేక్షణ నిర్వహిస్తున్నారు.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఓఎస్డి పంకజ్పారుతోష్ భద్రాచలం ఏఎస్పీ తో సహా ఇప్పటికే పలుమార్లు ఘాటును సందర్శించి అధికారులకు పలు సూచనలు చేయగా భద్రాచలం ఆర్డీవో దామోదర్ ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి పిఓ నిరంతరం ఘాటు వద్దే పనులను సమీక్షిస్తూ రెవిన్యూ అధికారులకు ఎప్పటికప్పుడు సూచనలు చేస్తూ నిమజ్జనం సాఫీగా సాగేలా చర్యలు చేపడుతున్నారు.

పలు స్వచ్ఛంద సంస్థల నిర్వాహకుల సైతం నిమజ్జనానికి వచ్చే భక్తులకు వివిధ రూపాల్లో సహాయ సహకారాలను అందిస్తూ తమ ఔదార్యాన్ని చాటుకుంటుండగా నిమజ్జన కార్యక్రమం ప్రశాంత వాతలను జరిగేందుకు అన్ని శాఖల అధికారులు సిబ్బంది సమన్వయంతో పనిచేస్తున్నారు.

# వైభవోపేతంగా గణేష్ శోభాయాత్ర..

(మొదటి పేజీ తరువాయి)




ఈ సందర్భంగా లిరాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూలి, ఖమ్మం పట్టణంలో శోభాయాత్ర నిర్వహణ సంతోషదాయకంగా, వైభవోపేతంగా జరగాలని, వినాయకుని నిమజ్జనం సజావుగా నిర్వహించడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. వినాయకుడి దయతో, కృపతో అనుకోని వరదలు వచ్చినప్పటికీ మనం బయట పడ్డామని, జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమీషనర్, ప్రజా ప్రతినిధులంతా క్షేత్ర స్థాయిలో ఉంటూ ప్రజల ప్రాణాలను రక్షించుకున్నామని అన్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ఇంటింటికి ప్రభుత్వ సహాయం అందించి, ఖమ్మం పట్టణాన్ని యధావిధిగా పునరుద్ధరించడంలో కృషి చేసిన జిల్లా యంత్రాంగానికి, సహకరించిన ఖమ్మం ప్రజలకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు మంత్రి పేర్కొన్నారు. ఖమ్మం ప్రజలు అందించిన స్ఫూర్తి , సహకారం, శక్తితో ఖమ్మం పట్టణ అభివృద్ధికి విగ్నేశ్వరుడి దయతో శాయశక్తుల కృషి చేస్తానని మంత్రి తెలిపారు. వినాయక చవితి ప్రకృతికి సంబంధించిన పండుగని, భవిష్యత్తులో ఉత్సవ కమిటీ సభ్యులు మట్టి వినాయకులకు ప్రాధాన్యత కల్పించాలని మంత్రి కోరారు.

మట్టి వినాయకులను ప్రతిష్టించకపోతే నిమజ్జనానికి కూడా భవిష్యత్తులో ఉత్సవ కమిటీలు అనుమతించవద్దని, ప్రకృతి సంరక్షణలో గణేష్ ఉత్సవ కమిటీలు ముందుకు వచ్చి కఠినంగా ఉండాలని మంత్రి తెలిపారు. స్వాతంత్ర్య ఉద్యమ సమయంలో బాలగంగాధర్ తిలక్ ప్రారంభించిన వినాయక చవితి వేడుకలు దేశ వ్యాప్తంగా విస్తరించాయని అన్నారు.సమాజంలోని పేదలు, మధ్యతరగతి, ఉన్నత వర్గాలకు చెందినవారు, అన్ని వర్గాల ప్రజలు చేసుకునే పండగ అని, దీనికి ప్రభుత్వం తరపున అన్ని ఏర్పాట్లు ఘనంగా చేశామని అన్నారు. మన జీవన విధానం సజావుగా కొనసాగడానికి ఎటువంటి విఘ్నాలు, ఆటంకాలు కల్గకుండా ఉండాలని, సమాజం భారత దేశంగా ఉండాలని విఘ్నేశ్వరుని ప్రార్థిస్తున్నట్లు మంత్రి తెలిపారు. గణేష్ శోభాయాత్ర, నిమజ్జన కార్యక్రమానికి అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారని, ఈ కార్యక్రమాన్ని భక్తులు ప్రశాంతంగా సజావుగా జరుపుకోవాలని, ఎక్కడ ఎటువంటి పొరపాట్లు జరగవద్దని అన్నారు. సజావుగా వినాయక నిమజ్జనం నిర్వహించడంలో ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు అధికారులకు, పోలీసులకు సహకారం అందించాలని మంత్రి సూచించారు.

భవిష్యత్తులో గణేష్ శోభాయాత్ర మరింత ఘనంగా నిర్వహించేందుకు ఇంకా ఏమైనా ఏర్పాట్లు చేయాల్సి ఉన్న, సౌకర్యాలు కల్పించాల్సి ఉన్న ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఖమ్మం ప్రజలు ఎల్లప్పుడూ ఇదే విధంగా ఐక్యమత్యంతో అన్ని వర్గాల ప్రజలు ఉంటూ అభివృద్ధి సాధించాలని, మన సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడుకోవాలని మంత్రి తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూలి, ఇటీవల వచ్చిన భారీ వరదల నుంచి భగవంతుని ఆశీస్సులతో మన జిల్లా బయటపడిందని, వరదలు వచ్చిన సమయంలో బాధితులను ఆదుకునేందుకు క్షేత్రస్థాయిలో అందరం కలిసి పని చేశామని, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు క్షేత్రస్థాయిలో అందించిన సేవలు ప్రశంసనీయమని కలెక్టర్ కొనియాడారు. విఘ్నాలు తొలగించే ఆ వినాయకుడుని ప్రజల జీవితాల్లో ఉన్న కష్టాలు, వరదల వల్ల వచ్చిన ఆపద నుంచి ప్రజలు పూర్తిస్థాయిలో బయటపడే విధంగా అనుగ్రహించాలని ప్రార్థిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. అనంతరం నిమజ్జనానికి గణేషులు బయలుదేరారు.

ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, అదనపు డిసిపి ప్రసాద రావు, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అగ్రికల్చర్ ఎగ్జిబిషన్‌తో రైతులకు ఎంతో ప్రయోజనం...

(మొదటి పేజీ తరువాయి)

జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ అన్నారు. సోమవారం కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుతో కలిసి కలెక్టర్ ప్రకాశం స్టేడియంలో ఏర్పాటు చేసిన అగ్రికల్చర్ స్టాల్స్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఎకరం,రెండు ,మూడు ఎకరాలతో పాటు ఒక సెంటు భూమి ఉన్న రైతులు సైతం లక్ష రూపాయల వరకు ఆదాయం పొందడం ఎలా అనేది ఈ ఎగ్జిబిషన్ ద్వారా అవగాహన కల్పిస్తారని తెలిపారు. రైతులు ఎన్ని పనులు ఉన్నా ఈ ఎగ్జిబిషన్ ను తిలకించి అవగాహన పొందాలని సూచించారు. అగ్రికల్చర్,హార్టికల్చర్, డిఆర్డిఏ శాఖల ద్వారా ఏర్పాటు చేసిన స్టాల్స్ ఎంతో ఆకర్షణగా నిలిచాయని, అధికారులు సైతం అన్ని అంశాలను రైతులకు కూలంకషంగా వివరిస్తున్నారని అన్నారు. వ్యవసాయ రంగాన్ని మరింత అభివృద్ధిలోకి తేవడమే లక్ష్యంగా జిల్లాలో సరికొత్త విధానాలను ప్రవేశపెడుతున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. వ్యవసాయం చేయడానికి జిల్లాలో అన్ని రకాల వనరులు రైతులకు సమృద్ధిగా అందుబాటులో ఉన్నాయని అన్నారు. హైదరాబాద్,ఢిల్లీ వంటి మహానగరాలలో ఈ స్టాల్స్ ఇంతకుముందు ఏర్పాటు చేసే వారని, జిల్లా రైతుల కోసం తొలిసారి అగ్రికల్చర్ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రెండు రోజులపాటు నిర్వహించే అగ్రికల్చర్ ఎగ్జిబిషన్ కు రైతులు హాజరై పూర్తి అంశాలపై అవగాహన పొంది వ్యవసాయంలో నూతన పద్ధతులను అవలంబించాలని తెలిపారు. అనంతరం కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ జిల్లా రైతాంగానికి అవసరమైన అనేక అంశాలు ఈ అగ్రికల్చర్ ఎగ్జిబిషన్ ద్వారా తెలుసుకోవచ్చని అన్నారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవతో వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడం కోసం జిల్లా రైతులకు కావలసిన అన్ని వనరులను చేకూరుస్తున్నారని చెప్పారు. వ్యవసాయ రంగంలో ఎన్ని రకాల కొత్త పోకడలు ఉంటాయనేది ఈ ఎగ్జిబిషన్ ద్వారా తెలిసిందని ఎమ్మెల్యే చెప్పారు. స్వయంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వ్యవసాయ రంగంపై ప్రత్యేక దృష్టి సారించి రైతులను ప్రోత్సహించే విధంగా చర్యలు చేపడుతున్నారన్నారు. ఆయిల్ ఫామ్ తో పాటు ఇతర పంటలను సాగు చేసేందుకు రైతులకు ఎప్పటికప్పుడు అవగాహన కల్పిస్తున్నారని చెప్పారు. ఇలాంటి అగ్రికల్చర్ ఎగ్జిబిషన్ ను జిల్లాలో తొలిసారిగా ఏర్పాటు చేసిన జిల్లా కలెక్టర్ ను అభినందించారు. రైతులు తక్కువ ఆదాయంతో పంటలను సాగుచేసి, ఎక్కువ ఆదాయం పొందే విధానాలను ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని ఎమ్మెల్యే వివరించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, వ్యవసాయ శాఖ శాస్త్రవేత్తలు, రైతులు,వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

## జవహర్ నవోదయ ప్రవేశ పరీక్ష తేదీ గడువు పొడగింపు

(మొదటి పేజీ తరువాయి)

ఐదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ఈ విషయాన్ని తెలియపరచి అధిక సంఖ్యలో వాళ్లు ఆన్లైన్లో దరఖాస్తు చేసేటట్టు చూడగలరని చొప్పదండి నవోదయ ప్రిన్సిపాల్ పి మంగతాయారు తెలిపారు.

## 2035 నాటికి 40 వేల మెగావాట్ల గ్రీన్ పవర్ ఉత్పత్తే లక్ష్యం..

(మొదటి పేజీ తరువాయి)

మోడీ అధ్యక్షతన ప్రారంభమైన నాలుగవ ప్రపంచ గ్రీన్ పవర్ పెట్టుబడిదారుల సమ్మేళనం, ఎగ్జిబిషన్ సందర్భంగా ఏర్పాటైన సభలో డిప్యూటీ
సీఎం ప్రసంగించారు. రాష్ట్రంలో గ్రీన్ పవర్ ఉత్పత్తికి ఉన్న మార్గాలు.. రాష్ట్ర ప్రభుత్వ విధానాలను ఆయన ఈ సందర్భంగా వివరించారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న
నేటి ప్రపంచంలో ఆర్థిక, సామాజిక శ్రేయస్సుకు రిలయబుల్ ఎనర్జీ పునాది లాంటిది అని పేర్కొన్నారు.

భారత దేశం 500 గిగా వాట్ల గ్రీన్ పవర్ ను ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. తెలంగాణ డైనమిక్ ఆర్థిక వ్యవస్థ, ఐటీ, ఫార్మసిటికల్స్ తయారీ వంటి అభివృద్ధి చెందుతున్న పరిశ్రమలతో ఈ పరివర్తనకు తెలంగాణ ప్రభుత్వం నాయకత్వం వహించాలని లక్ష్యంగా పెట్టుకుంది అన్నారు. పెరుగుతున్న ఇంధన అవసరాలను సమతుల్యం చేయడం స్థిరత్వానికి ఒక నిబద్ధతగా తెలిపారు.

తెలంగాణ రాష్ట్రంలో రాబోయే ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ సిటీ, ఫోర్త్ సిటీ, మూసి రివర్ ఫ్రంట్ డెవలప్మెంట్ ను ముందుకు తీసుకెళ్లాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తుందని తెలిపారు.

ఇంటలిజెన్స్ సిటీ, ఫ్యూచర్ సిటీ సుస్థిర సాంకేతికల చుట్టూ అభివృద్ధి కేంద్రీకృతమై ఉంది. కీలక పారిశ్రామిక కారిడార్లను అనుసంధానం చేయడానికి ప్రాంతీయ రింగ్ రోడ్డు (%===)..
%మూసి రివర్ ఫ్రంట్ డెవలప్మెంట్ ను ముందుకు తీసుకెళ్లాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలిపారు. ఇవి గ్రీన్ పవర్ ఉత్పత్తికి అవకాశం కల్పిస్తాయి అన్నారు.

తెలంగాణలో సమృద్ధిగా ఉన్న వనరులు, నైపుణ్యం కలిగిన కార్మికులు, %ఋా -ఖూాూాూా% వంటి వ్యాపార అనుకూల సంస్థలు గ్రీన్ పవర్ రంగాల్లో కంపెనీలు అభివృద్ధి చెందడానికి మంచి అవకాశాలను అందిస్తున్నాయి అన్నారు.

300 రోజులకు పైగా ఉండే సూర్యరశ్మితో సుమారుగా 26.4 గిగావాట్ల సామర్థ్యం అంచనా వేస్తున్నట్టు తెలిపారు. భారతదేశంలో బలంగా గాలులు వీచే మొదటి ఎనిమిది రాష్ట్రాల్లో ఒకటిగా తెలంగాణ ఉందన్నారు. 150 మీటర్ల వద్ద సుమారుగా 54 గిగావాట్ల గాలి సామర్థ్యం కలిగి ఉందన్నారు. రాష్ట్రంలో శ్రీశైలం, నాగార్జునసాగర్ లలో పంప్ ఆపరేషన్లతో రాష్ట్రంలో రెండు ప్రధాన హైడ్రో ప్రాజెక్టులు ఉన్నాయి. ఇక్కడ %ూఖవీూఖణ% స్టోరేజ్ ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేపట్టడానికి ఇంకా అవకాశాలు ఉన్నాయని తెలిపారు. వీటితోపాటు రిజర్వాయర్లు, పాడుబడిన గనులు మొదలైన వాటిని ఉపయోగించి నది మరియు నది వెలుపల పంపుడ్ స్టోరేజీ ప్రాజెక్టులను (%జూంజూ%) చేపట్టడానికి మరింత అవకాశం ఉందని వివరించారు.

ఇతర గ్రీన్ పవర్ సంభావ్యతలో హైడ్రోజన్, జియో థర్మల్ ( సుమారు 1500 నుంచి 3,000 మెగావాట్లు) మినీ హైడల్ ( సుమారు 250 మెగావాట్లు) విద్యుత్ ఉత్పత్తికి అవకాశం ఉందన్నారు.

తెలంగాణ రాష్ట్రం స్థిరమైన, విశ్వసనీయమైన గ్రీన్ పవర్ ప్రాజెక్టులను ప్రోత్సహించడానికి సమగ్ర గ్రీన్ పవర్ ఎనర్జీ పాలసీని అభివృద్ధి చేస్తుందన్నారు.

తెలంగాణ రాష్ట్రం చేపట్టిన గ్రీన్ పవర్ మిషన్ లక్ష్యం సాధించడానికి వివిధ రంగాల్లోని పెట్టుబడిదారులు, ఆవిష్కర్తలు మాతో చేతులు కలపాలని ఆహ్వానిస్తున్నానని తెలిపారు. గ్రీన్ పవర్ తో భవిష్యత్తును బలంగా నిర్మిద్దాం, ఇది కేవలం తెలంగాణ రాష్ట్రం కోసమే కాకుండా దేశం కోసం, యావత్ మానవాళి కోసం కూడా అని తెలిపారు.

సోలార్ రంగంలో పెట్టుబడులు పెట్టడానికి ఆసక్తి చూపే వారంతా హైదరాబాద్ కు రావాల్సిందిగా మనస్ఫూర్తిగా ఆహ్వానిస్తున్నట్టు డిప్యూటీ సీఎం తెలిపారు. సమావేశంలో ప్రధాని మోడీతో పాటు ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, చత్తీస్గడ్, గోవా, రాజస్థాన్ ముఖ్యమంత్రిల తో పాటు కేంద్ర గ్రీన్ పవర్ మంత్రి, తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థల చైర్మన్ %డ% మేనేజింగ్ డైరెక్టర్లు ముషారఫ్, వరుణ్ రెడ్డి, డిప్యూటీ సీఎం స్పెషల్ సెక్రటరీ కృష్ణ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

## వెళ్లి రా గణపయ్య వెళ్లిరామయ్య గంగమ్మ ఒడిలోకి గణపయ్య




ఓదెల/ పెద్దపల్లి సెప్టెంబర్ 16(అక్షరం న్యూస్): గత తొమ్మిది రోజులుగా అనేక సేవలు అందుకొని భక్తులకు దర్శనమిచ్చి వారి యొక్క మొక్కలను స్వీకరించి తొమ్మిది రోజులు తొమ్మిది రకాల పూజలు అందుకొని అనేకమైన భక్తుల కు తీర్థ ప్రసాదములు అన్న ప్రసాదములు అందించి వారి యొక్క సేవలను గైకొని సోమవారం భక్తుల కొలహాల మధ్య భక్తిశ్రద్ధలతో గంగమ్మ ఒడికి చేరిన గణపయ్య ను నిమజ్జన కార్యక్రమాన్ని రంగ రంగ వైభవంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో పిల్లా పాప అందరూ భక్తిశ్రద్ధలతో నాట్యాలు చేస్తూ ఉత్సాహంతో ఊరేగింపులో పాల్గొన్నారు.

## వాసవీ కన్యకా పరమేశ్వరీ ఆలయంలో లడ్డూని 18116 కి వేలం

**-వైశ్య భవన్‌లో లడ్డూని దక్కించుకున్న మాడూరి ఆనంద్ -లక్ష్మి శ్రీ దంపతులు**



**చొప్పదండి/ కరీంనగర్, సెప్టెంబర్ 16 (అక్షరం న్యూస్ ):** చొప్పదండి పట్టణం లోని వైశ్య భవన్ వాసవీ కన్యకా పరమేశ్వరీ ఆలయం లో గననాతుని వద్ద ఏర్పాటు చేసిన లడ్డూని 18116 రూపాయలు కి మాడూరి ఆనంద్ -లక్ష్మి శ్రీ దంపతులు దక్కించుకున్నారు. గత తొమ్మిది రోజులుగా గణేశుని నవరాత్రుల పూజలు అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. ఈయొక్క లడ్డూ వేలం కార్యక్రమం కి అధిక సంఖ్య లో భక్తులు పాల్గొన్నారు.

## వినాయక నిమజ్జనంలో అపశృతి

**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/సెప్టెంబర్ 16/అక్షరం న్యూస్:** ఎల్లారెడ్డి మండలకేంద్రంలో వినాయక నిమజ్జనంలో అపశృతి చోటు చే సుకుంది ఎల్లారెడ్డిమండలం లింగారెడ్డిపేట్ హరిజనవాడకు చెందిన బుజ్జి గారి రాకేష్ అలియాస్ సోమవారం తనగ్రామంలో జరి గిన గణేష్ నిమజ్జనం సందర్భంగా పటేల్ చెరువులో ఉదయం 8 గంటలకు స్నానం చేస్తుండగా వారితో పాటే స్నానం చేస్తున్న బుజ్జిగారి రాకేష్ అలియాస్ ఏసోబు తదిత రులు చూస్తుండగానే ప్రమాదవశాత్తుకాలు జారి లోతు నీటిలో మునిగి పోయాడు గ మనించిన గ్రామస్తులు గజ ఈత గాళ్ళసహా వెతకగా మధ్యాహ్నం రెండున్నర గంటలకు రాకేష్ మృతదేహం లభ్యమైనదని మృతిని తల్లి అయిన పోషవ్వ ఫిర్యాదు మేరకు కే సు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎల్లారెడ్డి పోలీసులు తెలిపారు.



# సింగభూపాలెం ప్రాజెక్టును పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తాం

**- మంత్రి జూపల్లిని కలిసిన టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు ,డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య.**




**హైదరాబాద్ / సెప్టెంబర్ 16 / అక్షరం న్యూస్:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గం సింగభూపాలెం ప్రాజెక్టును పర్యాటక పరంగా అభివృద్ధి చేసేందుకు అవసరమైన నిధుల మంజూరు చేస్తానని మంత్రి జూపల్లి క్రిష్ణారావు హామీ ఇచ్చారని నాగా సీతారాములు తెలిపారు. సుజాతనగర్ మండలంలోని సింగభూపాలెం ప్రాజెక్టును పర్యాటక ప్రాంతంగా మార్చాలని ఇటీవల ఎంపీ రఘురాం రెడ్డి, టీపీసీసీ సభ్యుడిగా తాను మంత్రిని కోరిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతు ఎన్నో వనరులు ఉన్నప్పటికీ గత ప్రభుత్వం ఈ విషయంలో నిర్లక్ష్యం వహించిందని తెలంగాణలో ప్రపంచ స్థాయి పర్యాటక ప్రాంతాలు ఉన్నాయని, అందులో భాగంగా భద్రాద్రి జిల్లాలో ప్రకృతి రమణీయమైన ప్రదేశాలు, ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలు, చారిత్రక, వారసత్వ సంపదకు నెలవుగా ఉందని అన్నారు. ఇలా ఎన్నో అవకాశాలు, వనరులు ఉన్నప్పటికీ, గడిచిన 10 సంవత్సరాల్లో గత బీఆర్ఎస్ ప్రభుత్వం పర్యాటక ప్రాంతాలను నిర్లక్ష్యం చేసిందన్న ఆయన సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్రంలో ఉన్న పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి ప్రణాళికలు రూపొందిస్తున్న క్రమంలో జిల్లాలోని సింగభూపాలెం ప్రాజెక్టుకు నిధులు కేటాయించి పర్యాటక ప్రాంతంగా మార్చేందుకు కృషి చేయాలన్నారు. దీనిపై డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, ఎంపీ రఘురాంరెడ్డి లను కలిసి వారి ద్వారా నివేదిక పంపుతామని ఆయన అన్నారు. మంత్రిని కలిసిన వారిలో టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య ఉన్నారు.

# అంతర్జాతీయంగాను సిపియంకు ప్రాధాన్యత తగ్గకుండా చూడటంలో సీతారాం ఏచూరి పాత్ర గొప్పది

**-బిజెపి, ఆర్ యస్ యస్ లు గుర్తించినా గుర్తించకపోయినా సీతారాం ఏచూరి ఈ దేశం మెచ్చిన నాయకుడు కాకపోరు...**

**-జలసూత్రం శివరాం ప్రసాద్**





**భద్రాద్రి కొత్తగూడెం / పాల్వంచ / సెప్టెంబర్ 16 / అక్షరం టౌన్ న్యూస్ :** – జలసూత్రం శివరాం ప్రసాద్, న్యాయవాది, మాట్లాడుతూ కామ్రేడ్ సీతారాం ఏచూరి నాకు సుందరయ్య గారి తర్వాత అంత నచ్చిన సిపియం నాయకుడు. అలాగని ఇతర నాయకులు నచ్చలేదని కాదు. పాత తరం నాయకులైన ఏకే గోపాలన్, నంబూద్రిపాద్, జ్యోతి బసు, రణదివే, హరికిషన్ సింగ్ సూర్జిత్, నృపేన్ చక్రవర్తి ఇంకా అనేకమంది స్వాతంత్ర వుద్యమంలో అలాగే కార్మిక కర్షక వుద్యమాలలో పాల్గొన్న నాయకులందరూ చిరస్మరణీయులే. అలాగే వుమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో ప్రధానంగా ఖమ్మం జిల్లాలో తమ జీవితాలని వుద్యమం కోసం త్యాగం చేసి భూమి కోసం భుక్తి కోసం సాగిన తెలంగాణా రైతాంగ సాయుధ పోరాట యోధులు మంచికంటి రాంకిషన్ రావు,చిర్రావూరి లక్ష్మీనర్సయ్య,పర్సా సత్యనారాయణ, గండ్లూరి కిషన్ రావు తదితరులు నల్గొండ జిల్లాలో భీమిరెడ్డి నర్సింహా రెడ్డి,మల్లు స్వరాజ్యం, నర్రా రాఘవ రెడ్డి, తదితర నాయకులు కమ్యూనిస్టు వుద్యమం మరువలేని నాయకులు. గడచిన పదిహేను సంవత్సరాలుగా సిపియం పార్టీ బలం, ప్రాబల్యం తగ్గుతున్న క్రమంలో కూడా దేశంలోను అంతర్జాతీయంగాను సిపియం కు ప్రాధాన్యత తగ్గకుండా చూడటంలో సీతారాం ఏచూరి పాత్ర గొప్పది. దేశంలో జరుగుతున్న ప్రతి సంఘటనపై,ప్రతి వర్గానికి చెందిన సమస్యలపై సిపియం గొంతు వినబడేలా కామ్రేడ్ సీతారాం ఏచూరి నిత్య చైతన్య శీలిగా వుండటమే కారణం. జే యన్ యూ కావచ్చు, మణిపూర్ మారణ హోమం కావచ్చు, కశ్మీర్ ప్రజల హక్కులు హరించటం కావచ్చు ప్రతి సందర్భంలో ఏచూరి పాత్ర మరువరానిది. రామ మందిర ప్రారంభానికి ఆహ్వానించినప్పుడు ఏచూరి స్పందించిన తీరు సెక్యులర్ వాదులందరికీ దారి చూపించిందంటే అతిశయోక్తి కాదు. రాజ్య సభలో బిజిపి, ఆర్ యస్ యస్ లపై ఏచూరి మాటల దాడికి మోడీ తదితర బిజెపి నాయకులు నిశ్చేష్టులై చూడటం తప్ప జవాబు చెప్పలేకపోయారు. స్వాతంత్ర వుద్యమ కాలం నాటి నేతలు ఈ దేశం విచ్ఛిన్నం కాకూడదని భిన్నత్వంలో ఏకత్వం అనేది మన నినాదంగా వుండాలని సెక్యులర్ రాజ్యాంగాన్ని ఇస్తే దానిని దెబ్బతీసే విధంగా బిజెపి,ఆర్ యస్ యస్ లు తమ హిందూ మతోన్మాద ఎజెండాతో మత రాజ్యంగా భారత దేశాన్ని మార్చాలన్న వైఖరిని ఏచూరి లాగా స్పష్టంగా ముక్కుసూటిగా ఖండించటం మరొకరి వల్ల కాదు.ఈ దేశం “హిందూ పాకిస్తాన్” కాకూడదని ఆయన కోరుకున్నారు.కామ్రేడ్ సీతారాం ఏచూరి అంటే మోడీ అమిత్ షా లకు ఎంత ద్వేష భావం వుందో ఆయనకు నివాళి అర్పించటానికి కూడా రాకపోవటంలోనే అర్థం అవుతుంది.బిజెపి,ఆర్ యస్ యస్ లు గుర్తించినా గుర్తించకపోయినా సీతారాం ఏచూరి ఈ దేశం మెచ్చిన నాయకుడు కాకపోరు.నిజమైన దేశభక్తుడు కామ్రేడ్ ఏచూరి.వారిలాగా దేశ ప్రజలను తమ స్వార్ధం కోసం మతపరంగా చీల్చి మారణ హోమం రగల్చటం కమ్యూనిస్టుల లక్షణం కాదు. బహుశా అందుకేనేమో ఏచూరికి శ్రద్ధాంజలి ఘటించేందుకు కూడా రాలేదు.కానీ ఈ దేశ ప్రజలు,జాతీయ అంతర్జాతీయ సంస్థలు,నాయకులు సీతారాం ఏచూరికి ఘనమైన నివాళి అర్పించారు. మోడికి భయ పడుతున్న జాతీయ మీడియా కూడా కామ్రేడ్ సీతారాం ఏచూరి ఈ దేశానికి ప్రజలకు అదే విధంగా జాతీయ రాజకీయాలలో ఆయన పోషించిన క్రియాశీల పాత్రను విస్మరించలేకపోయాయి. తగిన విధంగానే నివాళి అర్పించాయి. నన్ను అత్యంత ఆకర్షించిన నివాళి జవహర్ లాల్ నెహ్రూ విశ్వ విద్యాలయం విద్యార్ధులు,అధ్యాపకులు కామ్రేడ్ సీతారాం ఏచూరి భౌతిక కాయాన్ని విశ్వ విద్యాలయానికి తీసుకు వచ్చి ఘనంగా అర్పించిన నివాళి. అది బహుశా విశ్వ విద్యాలయ చరిత్రలో ఎవరికీ దక్కని గౌరవం అని నా అభిప్రాయం. జే యన్ యూ విద్యార్ధి నాయకుడిగా ప్రారంభించిన తన రాజకీయ జీవితంలో ఎప్పుడూ కూడా జె యన్ యూ విద్యార్ధులకు అధ్యాపకులకు ఏ సమస్య వచ్చినా వెంటనే వచ్చి వారి తరపున నిలవటమే కాకుండా వారికి తగిన సలహాలు సూచనలు ఇచ్చిన కామ్రేడ్ ఏచూరికి జె యన్ యూ ఇచ్చిన సరైన నివాళి ఇది.ఈ దేశ యువతరానికి ప్రతినిధులు జే యన్ యూ విద్యార్ధులు.వారి నివాళి చూసాక ఎవడురా కూసింది కమ్యూనిజం కనుమూసిందని అని డా.సి.నారాయణ రెడ్డి సోవియట్ పతనం సందర్భంగా వ్రాసిన కవిత గుర్తుకు వచ్చింది. సీతారాం ఏచూరి దారిలో నడవటానికి ఈ దేశ పీడిత ప్రజానీకం పక్షాన నిలవటానికి మేమున్నామని ఈ దేశ యువతరం తరపున వాళ్ళు భరోసా ఇచ్చారు. ఏచూరి చూపిన దారిలో ఫాసిజానికి వ్యతిరేకంగా ఈ దేశ యువతరం నిలబడుతుందని నమ్మకాన్ని వాళ్ళు కలిగించారు. సిపియం నాయకత్వం అంతా క్రింది నుండి పై దాకా ప్రజలలో మమేకమై పనిచేసి తమ జీవితాలను ప్రజల కోసం ఉద్యమాల కోసం అంకితం చేసి ప్రాణాలర్పించిన నాయకుల దారిలో పయనిస్తే సీతారాం ఏచూరికి నిజమైన నివాళి అర్పించిన వాళ్ళవుతారు అని జలసూత్రం శివరాం ప్రసాద్, న్యాయవాది, కొత్తగూడెం అన్నారు.

# అన్నదానంలో పెద్ద ఎత్తున పాల్గొన్న ప్రజలు





**-వినాయక నగర్ లోని గణేశుని వద్ద జరిగిన కార్యక్రమం**

**చొప్పదండి /కరీంనగర్,సెప్టెంబర్ 16 (అక్షరం న్యూస్ ):** చొప్పదండి పట్టణం లోని భూపాలపట్నం రోడ్డులోని వినాయక నగర్ గణేశుని వద్ద అన్నదాన కార్యక్రమం ని ఘనంగా అత్యంత భక్తి శ్రద్దలతో జరుపుకున్నారు. గత తొమ్మిది రోజులుగా వినాయక మంటపం లో నవ రాత్రుల పూజలు జరిపారు. ఈయొక్క వినాయక నవ రాత్రులలో ఉదయం, సాయంత్రం గణనాతునికి అత్యంత భక్తి శ్రద్దలతో పూజలు నిర్వహించారు. వినాయక నగర్ గణేశుని వద్ద జరిగిన అన్నదాన కార్యక్రమం లో వినాయక నగర్ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని అన్న ప్రసాదం ని స్వీకరించారు. గణేశుని వద్ద ఏర్పాటు చేసిన అన్నదానం ని భగవంతుడు ఇచ్చిన ప్రసాదం అనుకుని భక్తులు అత్యంత భక్తి శ్రద్దలతో అన్నదాన కార్యక్రమం లో పాల్గొని అన్నదాన కార్యక్రమం ని విజయవంతం చేశారు. ఈయొక్క అన్నదాన కార్యక్రమం లో వార్డు పరిధిలోని ప్రజలు, భక్తులు, మహిళలు, పిల్లలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో మేరుగు ఓదెలు, గుర్రం ఆనంద రెడ్డి, ఆడెపు మహేందర్, అరుకాల లక్ష్మి నారాయణ,మామి డాల రాజు, నరేష్ , మామిడాల సత్యనారాయణ,, అరుకాల పోశాలు, మిట్టపల్లి బుచ్చయ్య, మహిళలు, పిల్లలు, భక్తులు పాల్గొన్నారు.

# గణనాథుని లడ్డు సొంతం చేసుకున్న బాబురావు

**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / సెప్టెంబర్ 16 / అక్షరం న్యూస్ : ఐ**

బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని కిస్మత్‌పూర్ శ్రీకృష్ణ కాలనీ గణేష్ మండపంలో ప్రతిష్టించిన గణనాధుని లడ్డును బుడిగెల బాబురావు కైవసం చేసుకున్నారు. తొమ్మిది రోజుల పాటు పూజలు అందుకున్న గణనాధుని మండప నిర్వాహకులు ఆదివారం నిమజ్జనానికి తరలించారు. రూ.55 వేలకు బుడిగెల బాబురావు దక్కించుకోగా, కలశంను వేలం వేయగా బస్తీలోని భక్తుడు రమేష్ రూ.15 వేలు వేలం పాట పాడి దక్కించుకున్నారు.



# నార్సింగి మున్సిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దుతాం



**- జున్సిప్ల్ చ్ఛైర్మెన్ష్మైలారం నాగపూర్ణ్ణ శ్రీనివాస్**

**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / సెప్టెంబర్ 16 / అక్షరం న్యూస్ :** నార్సింగి మున్సిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దుతామని మున్సిపల్ చైర్మెన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్ అన్నారు. సోమవారం మున్సిపాలిటీ పరిధిలో రూ.50 లక్షలతో సీసీ రోడ్డు పనులను కౌన్సిలర్ పద్మ వీరరెడ్డితోకలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మెన్ మాట్లాడుతూ.. మున్సిపాలిటీలో ప్రజలకు మౌలిక సదుపాయాలను కల్పించేందుకు చొరవ చూపుతున్నట్లు వివరించారు. మంచినీరు, రోడ్లు, వీధిదీపాలు, డ్రైనేజీ, పారిశుద్ధ్యం వంటి పనులను చేపట్టి అందరికీ అందుబాటులోకి తెస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ లంకల పాపి రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ లంకల అశోక్ రెడ్డి, మాజీ వార్డు తూమునూరి దామోదర్ రెడ్డి, వడ్ల వీర చారి, కాలనీ మహేష్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, వర్క్ ఇన్‌స్పెక్టర్ కళ్యాణ్ తదతరులు పాల్గొన్నారు.

## నేడే హరిహర క్షేత్రంలో విశ్వకర్మ యజ్ఞ మహోత్సవము

**-అధిక సంఖ్య లో భక్తులు పాల్గొని మహోత్సవం ని విజయవంతం చేయగలరు**

**-చొప్పదండి హరిహర క్షేత్రము వారు పిలుపు**



**చొప్పదండి /కరీంనగర్,సెప్టెంబర్ 16( అక్షరం న్యూస్ ):** మంగళవారం రోజున శ్రీ హరిహర క్షేత్రంలో విశ్వకర్మ యజ్ఞ మహోత్సవము జరుగును. ఉదయం ఎనిమిది గంటల ముప్పై నిమిషముల నుండి శ్రీమాతా గోవింద మాంబ సమేత వీరబ్రహ్మేంద్రస్వామి,శ్రీ రామా సత్యనారాయణ స్వామి, భక్తాంజనేయ స్వాముల వారికి పంచ అమృతాలతో అభిషేకము జరుగునని,ఉదయం 9:30 నిమిషముల నుండి శ్రీ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవ పూజా కార్యక్రమం జరుగునని,మధ్యాహ్నం 1.00 గంట నుండి అన్న ప్రసాద వితరణ జరుగునని చొప్పదండి హరిహర క్షేత్రము వారు తెలిపారు. ఇట్టి కార్యక్రమములో భక్తులు అందరూ పాల్గొని విశ్వకర్మ గాయత్రీ మాత కృపకు పాత్రులు కాగలరని వారు పేర్కొన్నారు.

## 10 లక్షలు పలికిన మగధ విలేజ్ కమ్యూనిటీ లడ్డు



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / సెప్టెంబర్ 16 / అక్షరం న్యూస్ :** నార్సింగి మున్సిపాలిటీ కోకాపేట్‌లోని మగధ విలేజ్ కమ్యూనిటీలో గణపతి లడ్డు వేలంపాటలో మగధ అసోసియేషన్ వారు రూ.10 లక్షలతో లడ్డును దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఆదిత్య రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణనాథుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కోరుకుంటున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## రెండు లక్షల పదివేల పలికిన గణపతి లడ్డూ



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / సెప్టెంబర్ 16 / అక్షరం న్యూస్ :** నార్సింగి మున్సిపాలిటీ వట్టినాగులపల్లి జై భవానీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నెలకొల్పిన గణనాధుని లడ్డూ వేలంపాటలో రూ.2.10 లక్షలతో శ్యామల శివకుమార్ ముదిరాజ్ దక్కించుకున్నారు.